
సాక్షి ఖమ్మం

శనివారం । 16 । ఆగస్టు । 2025



రాత్రయితే.. రచ్చరచ్చ

జిల్లాలో ఇటీవల చోరీలు జరుగుతుండగా.. గంజాయి, మద్యం మత్తులో ఆకతాయిల చేసే అల్లర్లూ సాధారణమయ్యాయి.

8లో



జవాన్ కుటుంబానికి అండగా...

కాశ్మీర్ ప్రమాదంలో మృతి చెందిన ఆర్మీ జవాన్ అనిల్ కుటుంబానికి అండగా నిలుస్తామని ఎంపీ రఘురాంరెడ్డి వెల్లడించారు.

8లో



వాతావరణం

జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం వర్షం కురిసే అవకాశముంది. ఓ మోస్తరు నుంచి భారీ వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయి.

న్యూస్‌రీల్

'సంకల్ప' బలానికి సన్మానం



అనిత దంపతులను సత్కరిస్తున్న ఆర్టీసీ ఎండీ సజ్జనార్

ఖమ్మంమయూరిసెంటర్: ఆర్టీసీ ఖమ్మం డిపోలో కండక్టర్ ఉద్యోగం చేస్తూనే సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా తలసేమియా చిన్నారులకు సేవలందిస్తున్న అప్పికట్ల(ప్రొద్దటూరి) అనితను సంస్థ ఎండీ వీ.సీ.సజ్జనార్ సత్కరించారు. హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉద్యోగులను సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అందులో భాగంగా అనిత, ఆమె భర్త ప్రొద్దుటూరి రవిచంద్ర, వారి కుమార్తెలను ఎండీ సత్కరించి అభినందించారు. అనిత చేస్తున్న సేవా కార్యక్రమాలకు సంస్థ అండగా ఉంటుందని, వారికి కావాల్సిన సహకారం అందిస్తామని సజ్జనార్ తెలిపారు. కాగా, సన్మానం అందుకున్న అనితను ఖమ్మం ఆర్ఎం ఏ.సరిరామ్, డిపో మేనేజర్ దినేష్‌కుమార్, అధికారులు, ఉద్యోగులు అభినందించగా.. తన సేవలకు గుర్తింపు ఇవ్వడంపై యాజమాన్యం, ఎండీ సజ్జనార్, ఆర్ఎంకు అనిత కృతజ్ఞతలు తెలిపారు.

మున్నేటిని పరిశీలించిన మంత్రి తుమ్మల



మున్నేరు వద్ద పరిశీలిస్తున్న మంత్రి

ఖమ్మంఅర్బన్: ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద చేరుతుండడంతో మున్నేటి ప్రవాహం పెరుగుతున్న నేపథ్యాన పరిస్థితులపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరా తీశారు. ఖమ్మంలో మున్నేటిని శుక్రవారం పరిశీలించిన ఆయన గత అనుభవాల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ఉధృతమైతే లోతట్టు ప్రాంతాలను పునరావాస కేంద్రాలకు తరలించాలని మంత్రి తెలిపారు.

మున్నేటి నీటిమట్టం 10.30 అడుగులు



మున్నేరులో వరద ప్రవాహం

ఖమ్మంఅర్బన్: జిల్లాలో శుక్రవారం పెద్దగా వర్షం లేకున్నా ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. శుక్రవారం ఉదయం 6గంటలకు 11.30 అడుగులుగా ఉన్న నీటిమట్టం సాయంత్రం 5గంటలకు 10.30 అడుగులకు పడిపోయింది. అయితే, జిల్లాలో శుక్రవారం రాత్రి వర్షం కురవగా.. బయ్యారం చెరువు, కొత్తగూడ, గార్ల, పాకాల తదితర ప్రాంతాల నుంచి వరద వచ్చి చేరుతోంది. దీంతో శనివారం ఉదయంకల్లా మున్నేరులో నీటిమట్టం కాస్త పెరిగే అవకాశం ఉందని జలవనరుల శాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

బంగారు భవిష్యత్..



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

సాక్షిప్రతినిధి, ఖమ్మం: గతాన్ని గౌరవిస్తూనే వర్తమానాన్ని కాపాడుకుంటూ బంగారు భవిష్యత్‌ను నిర్మించుకుందామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. స్వాతంత్య్ర వేడుకల్లో భాగంగా ఖమ్మం పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించాక పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డి, కేఎంసీ కమిషనర్ అభిషేక్‌అగస్త్య, డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్‌సింగ్, అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ స్వాతంత్య్ర ఉద్యమంలో జిల్లాకు చెందిన జమలాపురం కేశవరావు, అయితం వెంకటేశ్వర్లు, కొత్త జనార్దన్‌రావు, లచ్చమ్మ, జైనాబి, కొలిపాక కృష్ణారావు, రంగయ్య నాయుడు, మహ్మద్ రజబ్ అలీ, షోయబుల్లాఖాన్, లజ్జావతి చతుర్వేది తదితరులు పాల్గొన్నారని గుర్తుచేశారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, జిల్లాకు జరగనున్న లబ్ధిపై డిప్యూటీ సీఎం ప్రసంగం ఆయన మాటల్లోనే...

- సీతారామ ఎత్తిపోతలతో 3.28లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు
- మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు
- జిల్లాలో నూతనంగా 24,818 కుటుంబాలకు రేషన్‌కార్డులు
- 14,500 ఎకరాల్లో కొత్తగా ఆయిల్‌పామ్ సాగు
- స్వాతంత్య్ర వేడుకల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

సోలార్ విద్యుత్ ఉత్పత్తి

ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా ఎర్రుపాలెం మండలం రాజులపాలెం, కల్లూరు మండలంలోని చిన్నకోరుకొండిలో 2 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నాం. ఇందిరా సౌరగిరి జల వికాసం ద్వారా జిల్లాలో 550మందికి సోలార్ పంపు సెట్లు సరఫరా చేస్తాం. ఈ పథకం ద్వారా రానున్న మూడేళ్లలో జిల్లాలోని 11,785 మంది రైతులకు చెందిన 27,447 ఎకరాలను అభివృద్ధి చేస్తాం. మోడల్ సోలార్ విలేజ్ స్కీంకు బోనకల్ మండలంలోని 22 గ్రామాలను ఎంపిక చేశాం.

- జిల్లాలో 24,818 కుటుంబాలకు కొత్తగా తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేశాం. ఇది నిరంతరం కొనసాగుతుంది. రూ.500కే సిలిండర్ పంపిణీతో 2,29,034 కుటుంబాలకు లబ్ధి చేకూరుతోంది. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ ఉచితంగా ఇస్తుండగా, జిల్లాలో 2,48,995 కుటుంబాలకు సంబంధించి రూ.150 కోట్ల సబ్సిడీ చెల్లించాం. జిల్లాలో 16,153 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొనసాగుతోంది.
- జిల్లాలో కొత్తగా ఈ ఆర్థిక సంవత్సరం 14,500 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేయిస్తాం. ఇందులో 6,100 ఎకరాల్లో మొక్కలు నాటగా రైతులకు రూ.31.05 కోట్లు రాయితీ అందింది. ఖమ్మంలో రూ.155 కోట్లతో మోడల్ మిర్చి మార్కెట్ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. అలాగే, 60 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 15 గోదాంలు నిర్మిస్తున్నాం.
- భూభారతి సదస్సుల్లో 74,959 దరఖాస్తులు అందాయి. ఎర్రుపాలెం మండలంలోని ములుగుమాడును పైలట్ ప్రాజెక్టుగా భూనక్షా సిద్ధమైంది. జిల్లాలో 587 మంది సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి మండలాలకు కేటాయించాం.
- రూ.180 కోట్లతో మున్నేరు నదిపై తీగల వంతెన, రూ.130 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మిస్తుండగా రూ.139 కోట్లతో పది రహదారులను అభివృద్ధి చేయనున్నాం. వన మహోత్సవం కింద 35.32 లక్షల మొక్కలునాటే పనులు కొనసాగుతున్నాయి. మధిరలో రూ.128కోట్ల అంచనా వ్యయంతో భూగర్భ డ్రెయినేజీ నిర్మాణం పురోగతిలో ఉంది.
- మెరుగైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా కోసం 38 సబ్‌స్టేషన్లలో ఆటోమేషన్ పనులు పురోగతిలో ఉన్నాయి. మధిరలో అండర్ గ్రౌండ్ కేబుళ్ల ద్వారా విద్యుత్ సరఫరాకు రూ.40కోట్లు, ఖమ్మంలో రూ.1,241 కోట్లతో ప్రతిపాదించాం. అత్యవసర సమయాన విద్యుత్ పునరుద్ధరణ కోసం అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకొచ్చాం.



జెండా వందనం సమర్పిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి, పక్కన కలెక్టర్ అనుదీప్, అధికారులు

అలాగే, మహిళా మార్ట్, 64 స్త్రీ టీ స్టాళ్లు ఏర్పాటు చేయించాం. ఇసుక రీచ్‌ల నిర్వహణ మహిళా సంఘాలకే అప్పగించాం. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా 80 శాతం సబ్సిడీతో 40 వేల గేదెలు పంపిణీ చేస్తాం.

ఏడాదిలోగా జవహర్ ఎత్తిపోతలు

మధిర, ఎర్రుపాలెం మండలాల్లో సాగర్ ఆయకట్టుకు సాగునీరు అందించేలా రూ.630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకాన్ని ఏడాదిలోగా పూర్తిచేసి 33 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరిస్తాం. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి జిల్లాలో 3,28,853 ఎకరాల్లో కొత్త ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పిస్తాం. రఘునాథపాలెం మండలంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం పూర్తయితే 455 ఎకరాల కొత్త ఆయకట్టు, 1,957 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది.

ఆధునిక వైద్యం

జిల్లా ఆస్పత్రిలో అత్యాధునిక పరికరాలు సమకూర్చడంతో గత ఏడాది 15,040 శస్త్ర చికిత్సలు, 6,658 ప్రసవాలు జరిగాయి. పాలేరు, సత్తుపల్లిలో రూ.25 కోట్ల చొప్పున వ్యయంతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, వైరాలో రూ.37.50 కోట్లతో 100 పడకల ఆస్పత్రి, జిల్లా ఆస్పత్రిలో రూ. 23.50 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. బాలల సదనంలోని 81 మంది పిల్లలకు కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఆరోగ్యశ్రీ కార్డులు, ఆధార్ కార్డులు అందాయి.

పర్యాటకంపై ప్రత్యేక శ్రద్ధ

వెలుగుమట్ల అర్బన్ పార్క్ వద్ద రహదారిని అభివృద్ధి చేశాం. జమలాపురం వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఖమ్మం ఖిలా రోప్‌వే నిర్మాణ పనులు మొదలుకానున్నాయి. పాలేరు వద్ద పర్యాటకాభివృద్ధికి రూ.16.75 కోట్లకుగాను రూ.5 కోట్లు, నేలకొండపల్లి బౌద్ధస్తూపాల అభివృద్ధి, వసతుల కల్పనకు రూ.5.82 కోట్లలో రూ.2.50కోట్లు, మధిర పెద్ద చెరువు అభివృద్ధికి రూ.10 కోట్లకు రూ.6 కోట్లు మంజూరయ్యాయి. పెనుబల్లి మండలం పులిగుండాల ప్రాజెక్టు, కనకగిరి గుట్టలను ఎకో టూరిజం కింద అభివృద్ధి చేస్తున్నాం.



నృత్యం చేస్తున్న చిన్నారి

ఉమ్మడి జిల్లాకు 2,638 మెట్రిక్ టన్నుల యూరియా



యూరియా కేటాయింపులు పరిశీలిస్తున్న ఏఓ

చింతకాని: ఆర్ఎఫ్‌సీఎల్ కంపెనీ నుంచి జిల్లాకు 2,638.44 టన్నుల యూరియా సరఫరా అయింది. చింతకాని మండలం పందిళ్లపల్లి రేక్ పాయింట్‌కు శుక్రవారం చేరిన యూరియాను ఏఓ(టెక్నికల్) పవన్‌కుమార్ పరిశీలించి జిల్లాల వారీగా కేటాయించారు. ఖమ్మం జిల్లాకు 1,538.44 మెట్రిక్ టన్నులు, భద్రాద్రి జిల్లాకు వెయ్యి టన్నులు కేటాయించగా వంద మెట్రిక్ టన్నుల యూరియాను బఫర్ స్టాక్‌గా నిల్వ చేసినట్లు ఏఓ తెలిపారు. జిల్లాకు సరిపడా యూరియా చేరినందున రైతులెవరూ ఆందోళన చెందొద్దని ఆయన సూచించారు.

ప్రవేశాలకు సెప్టెంబర్ 10వరకు గడువు

ఖమ్మం సహకారనగర్: కాకతీయ యూనివర్సిటీ పరిధి సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్(గతంలో ఎస్‌డీఎల్‌సీఈ)లో డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి సెప్టెంబర్ 10వ తేదీ వరకు గడువు పొడిగించారు. ఈ విషయాన్ని ఖమ్మంలోని యూనివర్సిటీ పీజీ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ గోపి తెలిపారు. ప్రవేశాలకు ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఫీజు, అర్హతలు వివరాల కోసం అధ్యయన కేంద్రం సెల్ నంబర్ 80088 11998 లేదా కేయూ దూరవిద్య కేంద్రం వెబ్‌సైట్‌లో పరిశీలించాలని సూచించారు.

నాగులవంచ రైల్వేస్టేషన్ కొనసాగింపు

చింతకాని: మండలంలోని నాగులవంచ రైల్వేస్టేషన్‌ను యథావిధిగా కొనసాగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు. ప్రయాణికుల నుంచి ఆదరణ లేదంటూ ఇటీవల స్టేషన్‌ను మూసివేయనున్నట్లు ప్రకటించారు. దీంతో సమీప గ్రామాల ప్రజలు స్టేషన్‌ను కొనసాగించాలంటూ నిరసనలు తెలిపారు. దీంతో రైల్వే అధికారులు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని స్టేషన్‌ను యథావిధిగా కొనసాగించన్నుట్లు ప్రకటించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

పక్కాగా నిధుల వ్యయం

- జూనియర్ కాలేజీలకు రూ.2.96 కోట్లు
- పనుల పర్యవేక్షణకు 'అమ్మ ఆదర్శ కమిటీలు'



పనులను పరిశీలిస్తున్న డీఐఈఓ రవిబాబు

నేలకొండపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పర్యవేక్షణకు కొన్నాళ్ల క్రితం అమ్మ ఆదర్శ కమిటీలను నియమించారు. ఇదే తరహాలో జూనియర్ కాలేజీలకు సైతం కమిటీలను నియమించి పనుల పర్యవేక్షణ అప్పగించారు. దీంతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చేపట్టే పనులు నాణ్యతగా జరగడమే కాక నిధులు లెక్క పక్కాగా ఉంటుందని భావిస్తున్నారు.

వసతుల కల్పన పరిశీలన

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం ఇటీవల నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో చేపట్టే పనులు నాణ్యతగా జరిగేలా అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఈ కమిటీలు ఉండగా జూనియర్ కాలేజీల్లోనూ అమల్లోకి వచ్చాయి. కాలేజీ ఉన్న ప్రాంత స్త్రీ శక్తి మహిళా సంఘాల సభ్యులే కాక విద్యార్థుల తల్లిదండ్రులతో ఈ కమిటీలు నియమిస్తున్నారు. మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించడమేకాక ఫ్యాన్లు, ల్యాబ్ పరికరాల కొనుగోలు, మరమ్మతు వంటి అత్యవసర పనులను ఈ కమిటీల పర్యవేక్షణలో చేపట్టాల్సి ఉంటుంది. అలాగే, విద్యార్థులంతా హాజరయ్యే అధ్యాపకులకు ఈ కమిటీల సభ్యులు సహకరిస్తారు.

15 కాలేజీలకు రూ.2.96 కోటుల

జిల్లాలో 21ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. ఇందులో 15 కాలేజీలకు రూ.2.96 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ప్రతీ కాలేజీకి కనీసం రూ.18 లక్షల నుంచి రూ.30 లక్షలు కేటాయించారు. జిల్లాలోని సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, ఏన్కూరు, వైరా, బనిగండ్లపాడు, కారేపల్లి, కామేపల్లి, పిండిప్రోలు, ముదిగొండ, నయాబజార్, ఖమ్మం బాలికల కాలేజీ, శాంతినగర్, నాగులవంచ, బోనకల్ కళాశాలలకు ఈ నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులో చేపట్టే పనులను మండల స్థాయిలో ఎంపీడీఓలు, మున్సిపల్ స్థాయిలో రిసోర్స్ పర్సన్లు పర్యవేక్షిస్తుండగా అదనంగా అమ్మ ఆదర్శ కమిటీలను సైతం నియమించారు. కేటాయించిన నిధుల్లో ఇప్పటికే 25 శాతం మేర విడుదల కాగా.. రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.

నాణ్యతగా, వేగంగా...



జిల్లాలోని ప్రభుత్వ కాలేజీలకు మంజూరైన నిధులతో చేపట్టే పనులు నాణ్యతగానే కాగా త్వరగా పూర్తయ్యేలా పర్యవేక్షిస్తున్నాం. రెండు నెలల్లో పనులన్నీ పూర్తిచేయాలనేది లక్ష్యం. తద్వారా కళాశాలల్లో సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. నిర్వహణ బాధ్యతలను అమ్మ ఆదర్శ కమిటీలు చూస్తాయి.

– కె.రవిబాబు, జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి

సీపీ సునీల్‌దత్‌కు శౌర్యపతకం



సీపీకి పతకం అందజేస్తున్న సీఎం

ఖమ్మంక్రైం: మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకు 2024 ఏడాదికి ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్‌కు కేంద్ర ప్రభుత్వం శౌర్య(గ్యాలంటరీ) పతకం ప్రకటించింది. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన స్వాతంత్య్ర దినోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి సీపీకి గ్యాలంటరీ మెడల్ అందజేశారు.

నిమజ్జనానికి ఇప్పటి నుంచే ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

ఖమ్మంగాంధీచౌక్/ఖమ్మం రూరల్/కూసుమంచి: వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లపై ఇప్పటి నుంచే దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. మున్నేటి పరీవాహకంలో ప్రకాష్‌నగర్, పెద్ద తండా వద్ద గణేష్ నిమజ్జన పాయింట్లను అదనపు కలెక్టర్ శుక్రవారం వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాయింట్ల వద్ద అవసరమైన క్రెయిన్ల ఏర్పాటు, విద్యుత్ లైట్లు, సీసీ టీవీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, గజ ఈతగాళ్ల నియామకం, మెడికల్ క్యాంపుల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. వివిధ శాఖల అధికారులు, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఏ.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. తొలుత అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి కూసుమంచి మండలంలోని పాలేరు రిజర్వాయర్ పరిశీలించారు. వరద ఉధృతి, ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో వివరాలను ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు వెల్లడించగా.. పర్యాటకుల తాకిడి పెరుగుతున్నందున ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఈలు రత్నకుమారి, మధు తదితరులు పాల్గొన్నారు.



పాలేరు రిజర్వాయర్ వద్ద పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

సమీకృత భవనాలకు లైన్ క్లియర్!

ఐదేళ్ల అనంతరం తరుణీ హట్‌లో ఖరారు

- ఖమ్మం రూరల్ మండల ఆఫీసులకు త్వరలోనే శంకుస్థాపన
- ఏదులాపురం మున్సిపాలిటీ కూడా అక్కడే..

ఖమ్మంరూరల్: ఖమ్మం రూరల్ మండల కార్యాలయాలన్నీ ఒకేచోట నిర్మించాలని ఐదేళ్ల క్రితమే నిర్ణయించినా ఎవరికి వారు తమకు అనుకూలమైన ప్రదేశాన్ని ఎంపిక చేయాలనే పట్టుదలకు పోవడంతో ఎటూ తేలలేదు. బీఆర్ఎస్ హయాంలో ఈ విషయమై ఓ అడుగు ముందుకు పడినా స్థలం ఖరారుపై వివిధ పార్టీల నాయకులు పట్టు వీడకపోవడంతో ప్రతిష్టంభన నెలకొంది. చివరకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి తరుణీ హట్‌లో మండల సమీకృత భవన నిర్మాణాలకు ఖరారు చేశారు. ఇటీవల మంత్రి ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించి అధికారులతో సమీక్షించారు.

అక్కడొకటి.. ఇక్కడొకటి

రూరల్ మండలం ఏర్పడిప్పటి నుండి తహసీల్, ఎంపీడీఓ, పోలీస్‌స్టేషన్లు విసిరేసినట్లుగా అక్కడొక్కటి, ఇక్కడొకటి అన్నట్లు ఉన్నాయి. తహసీల్ ఖమ్మం నగరంలో, ఎంపీడీఓ కార్యాలయం జలగం నగర్‌లో, పోలీస్‌స్టేషన్ వరంగల్ క్రాస్ రోడ్డులో కొనసాగుతున్నాయి. ప్రతీ కార్యాలయం మధ్య కిలోమీటర్‌కు పైగా దూరం ఉండడంతో పనుల కోసం కార్యాలయాలకు వెళ్లే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.



సమీకృత భవనం నిర్మాణానికి ఎంపిక చేసిన తరుణీ హట్‌లోని స్థలం

మున్సిపాలిటీ ఏర్పాటుతో..

మండలంలోని 12 గ్రామాలను కలుపుతూ ఈ ఏడాది ఫిబ్రవరిలో ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పాటైంది. దీంతో సమీకృత భవనం నిర్మిస్తే అటు మున్సిపల్ కార్యాలయం, ఇటు మండల కార్యాలయాలన్నీ ఒకేచోట కొలువుదీరే అవకాశముంది. సముదాయంలో మున్సిపల్ కార్యాలయం, సమావేశ మందిరం, రెవెన్యూ, విద్యాభవనం, వ్యవసాయ, మత్స్య పరిశ్రమ, ఉద్యానవన, శిశు సంక్షేమం, ఆర్అండ్‌బీ, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలన్నీ ఒకే చోట నిర్మించాలనే ఆలోచనలకు వచ్చారు. తరుణీ హట్‌లో నిర్మించే సముదాయం వద్దకు 30అడుగుల రోడ్డు కూడా నిర్మించనున్నారు.

జీ ప్లస్ టూ భవనాల నిర్మాణం

మున్సిపాలిటీకి సంబంధించిన సమీకృత భవన నిర్మాణానికి గత మే నెలలోనే పరిపాలనాపరమైన అనుమతులు వచ్చాయి. దీంతో రోడ్లు భవనాల శాఖ అధికారులు జీ ప్లస్ టూ విధానంలో భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ భవనంలోనే మండల కార్యాలయాలు కూడా కొలువుదీరనున్నాయి. కార్యాలయాల సముదాయంలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటుచేయనున్నారు. అలాగే, పార్కింగ్ సౌకర్యం, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా, ప్రతీ ఫ్లోర్‌లో ప్రజల కోసం వెయిటింగ్ గదులు నిర్మించేలా బ్లూ ప్రింట్ సిద్ధం చేస్తున్నారు.



భవన నిర్మాణాల ప్రదేశాన్ని పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ అనుదీప్ (ఫైల్)

త్వరలోనే శంకుస్థాపన

సమీకృత భవన నిర్మాణాలకు త్వరలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిసింది. గతనెల 31న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంత్రి తరుణీ హట్‌లో ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. ఇప్పటికే అక్కడి చెట్లను తొలగించి శుభ్రం చేయించారు. అలాగే, నూతన భవనాల నిర్మాణాలకు అడ్డొచ్చే పాత భవనాల తొలగింపునకు సిద్ధమవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే కార్యాలయ నిర్మాణాలకు శంకుస్థాపన జరగనుందని సమాచారం. కాగా, అటు మున్సిపాలిటీ, ఇటు మండల కార్యాలయాలన్నీ ఒకే చోట నిర్మించనుండడంతో ప్రజల ఇక్కట్లు తీరనున్నాయి.

వాగు హోరు.. వేట జోరు!



కూసుమంచి మండలం నర్సింహులగూడెం వాగులో చేపలు పడుతున్న స్థానికులు

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వాగులు పొంగిపొర్లుతుండగా వరదతో పాటే చేపలు కొట్టుకొస్తున్నాయి. దీనికి తోడు శుక్రవారం డ్రై డే కావడంతో మాంసం, చికెన్ దుకాణాలు మూసివేశారు. ఈమేరకు వాగుల వద్ద స్థానికులు చేపల వేటలో నిమగ్నమయ్యారు. కూసుమంచి మండలంలోని నర్సింహులగూడెం వద్ద వాగులో చేపలవేటకు పెద్దసంఖ్యలో జనం రావడంతో సందడి నెలకొంది. అలాగే, నేలకొండపల్లి మండలంలోని నేలకొండపల్లి, ముజ్జుగూడెం, అనాసాగారం, నాచేపల్లి, చెరువుమాధారం తదితర గ్రామాల్లోనూ స్థానికులు చేపలు వేటాడారు. చాలామందికి సరిపడా కంటే ఎక్కువ చేపలు లభించడంతో వాగుల వద్దే కిలో రూ.100 చొప్పున విక్రయించారు.

– కూసుమంచి / నేలకొండపల్లి

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు

ఖమ్మంసహకారనగర్: విధినిర్వహణలో ప్రతిభకు గాను జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు 326మందికి స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలు అందజేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వారికి ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, శ్రీనివాసరెడ్డి, కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జెడ్పీ సీఈఓ దీక్షారైనాతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఇందులో ఉండగా సహచర ఉద్యోగులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. – ఫొటోలు : స్టాఫ్ ఫొటోగ్రాఫర్



అదనపు కలెక్టర్ శ్రీజకు ప్రశంసాపత్రం అందజేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి, పక్కన ఎంపీ రఘురాంరెడ్డి, కలెక్టర్ అనుదీప్



అభిషేక్ అగస్త్య, కేఎంసీ కమిషనర్ | పి.శ్రీనివాసరెడ్డి, అదనపు కలెక్టర్ | సిద్ధార్థ విక్రమ్ సింగ్, డీఎఫ్‌ఓ | దీక్షారైనా, జెడ్పీ సీఈఓ

ఎ.పద్మశ్రీ, డీఆర్‌ఓ | డి.పుల్లయ్య, డీఏఓ | జి.జ్యోతి, బీసీడబ్ల్యూఓ | ఏ.శ్రీనివాస్, సీపీఓ



జి.శ్రీలత, మేనేజర్, సివిల్ సప్లయీస్ | బి.సుమన్ చక్రవర్తి, జిల్లా టూరిజం అధికారి | ఎం.ఎ.గౌస్, డీపీఆర్‌ఓ | దివ్య, పీడీ, నేషనల్ హైవేస్ | వి.యుగంధర్, ఈఈ, నేషనల్ హైవేస్ | కె.సత్యనారాయణ, ఎస్సీ డీడీ | ఎన్.విజయలక్ష్మి, డీటీడబ్ల్యూఓ | కె.రాంగోపాల్ రెడ్డి, డీడబ్ల్యూఓ | టి.విష్ణువందన, డీసీపీఓ | ఎం.రాజేశ్వరి, ఎస్‌డీసీ | టి.సునీల్‌రెడ్డి, డీవైఎస్‌ఓ | శ్రీనివాసచారి, విద్యుత్ ఎస్‌ఈ



సన్యాసయ్య, డీఆర్‌డీఓ | బి.శ్రీనివాస్, హౌజింగ్ పీడీ | లత, డీపీఓ | శ్రీనివాసరెడ్డి, ఏదులాపురం కమిషనర్ | నర్సింహారావు, ఆర్డీఓ, ఖమ్మం | డి.సైదులు, తహసీల్దార్, ఖమ్మం | ఎం.రమాదేవి, తహసీల్దార్, బోనకల్ | సీహెచ్.శేషగిరిరావు, తహసీల్దార్, ఏన్కూరు | పి.రాంప్రసాద్, తహసీల్దార్, ఖమ్మంరూరల్ | ఆర్.రాంబాబు, తహసీల్దార్, మధిర | కె.శ్రీకాంత్, నాయిబ్ తహసీల్దార్ | వి.వెంకన్న, సీనియర్ అసిస్టెంట్



పి.శేషు, కంప్యూటర్ ఆపరేటర్ | ఎ.మౌనిక, స్పెషల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ | ఆర్.సాయి సరేష్, సీసీ టు కలెక్టర్, ఖమ్మం | పి.దుర్గాప్రసాద్, ఈడీఎం | రాజు, కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ | కె.నరసింహారావు, జమేదార్ | టి.బాబూరావు, కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ | ఎం.డీ.ఉస్మాన్ అలీపాషా, కలెక్టర్, క్యాంప్ ఆఫీస్ | ఎస్.కె.రహీం, ఎస్‌ఐ, ఇంటెలిజెన్స్ | కె.రామకృష్ణ, ఏఎస్సై, ఖమ్మం టూ టౌన్ | ఎ.విశ్వతేజ, ఎస్సై, ఖమ్మం రూరల్ | ఎం.డీ.ఉస్మాల్ రఫీ, ఎస్సై, ఏన్కూరు



ఈ.వెంకటేశ్వర్లు, హోంగార్డు | టి.సీతారాం, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ | డాక్టర్ ఇందుప్రియాంక, వేంసూరు | డాక్టర్ యామిని శోభావాణి, జనరల్ హాస్పటల్ | డాక్టర్ పి.సతీష్‌కుమార్, జనరల్ హాస్పిటల్ | డాక్టర్ వై.రమేష్, జనరల్ హాస్పిటల్ | డాక్టర్ సీహెచ్.రాంబాబు, జనరల్ హాస్పటల్ | డాక్టర్ డి.చందీప్రియ, మెడికల్ కాలేజీ | ఎం.స్వప్నిక, ఏడీఈ | ఎ.కావ్య, ఏఈ, సత్తుపల్లి రూరల్ | మోసిన్ సుల్తానా, వైరా మార్కెట్ కార్యదర్శి | జి.రాధిక, డీఈఈ, ఆర్అండ్‌బీ



ఎన్.సురేందర్ రెడ్డి, ఏఈ | కె.విజయలక్ష్మి, లెక్చరర్, సిరిపురం | డి.సీత, సూపరింటెండెంట్ | కె.జగన్నాథరావు, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ | ఆర్.ఉదయ్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ | ఎం.డీ.గౌస్, అథ్లెటిక్ కోచ్ | జి.వెంకటరెడ్డి, పీఆర్ ఎస్ఈ | ఎల్.జ్యోతిర్మయి, ప్రిన్సిపాల్, బోనకల్ | పి.మల్లయ్య, ప్రిన్సిపాల్, కూసుమంచి | పి.కాంతారావు, జూనియర్ అసిస్టెంట్ | ఎస్.సుజాత, టీజీటీ, కూసుమంచి | కె.రవికుమార్, డీడీ, విజయ డెయిరీ



ఎం.మురళీకృష్ణ, విజయ డెయిరీ | టి.రాంబాబు, డీఎల్‌పీఓ, ఖమ్మం | రవీంద్ర ప్రసాద్, ఎంపీఓ సింగరేణి | ఐ.జ్యోత్స్న, హెచ్‌డబ్ల్యూఓ, మధిర | వి.స్రవంతి, జూనియర్ అసిస్టెంట్ | పి.నవీన్‌కుమార్, ఆఫీస్ సబార్డినేట్ | జి.శ్రీలత, డైరెక్టర్, బీసీ స్టడీ సర్కిల్ | ఉషారాణి, ఏసీడీపీఓ, కల్లూరు | బి.నరేంద్రతేజ, ఏఈ, ఖమ్మం | ఎం.శ్రీను, ఆర్‌ఐ, కేఎంసీ | ఆర్.వెంకటేశ్వరరావు, డీఈఓ, మెప్మా | ఎం.సంధ్యారాణి, డీఈఓ, మెప్మా



ఎ.వరప్రసాద్, ఎంఈఐ, ఖమ్మం | జి.ఉషశ్రీ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ | అబ్దుల్ హఫీజ్, ఎస్‌టీఓ, నేలకొండపల్లి | కె.రామనర్సింహులు, ఈఈ, ఖమ్మం | అనూప్, ఎస్‌బీఎం, మహిళామార్ట్ | వీవీఎస్.శాస్త్రి, సీనియర్ అసిస్టెంట్ | రూబీ విజయలక్ష్మి, ఇరిగేషన్ డీఈఈ | ఎం.నవీన్‌కుమార్, ఇరిగేషన్ డీఈఈ | యర్రయ్య, ఎంపీడీఓ, నేలకొండపల్లి | టి.కృష్ణ, ఏన్కూరు సూపరింటెండెంట్ | ఎం.డీ.యాకూబ్ ఖాన్, ఏపీఆర్‌ఓ | నారాయణరావు, ఆఫీస్ సబార్డినేట్



ఆర్.వాణి, ఏఓ, కూసుమంచి | ఇటికాల భాస్కర్, వైరా మున్సిపాలిటీ | కె.హన్మంతరావు, డిప్యూటీ జైలర్ | బి.సుప్రియ, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ | పి.రమేష్, ఎఫ్ఆర్‌ఓ, సత్తుపల్లి | ఇందిర, హెడ్ నర్స్, తిరుమలాయపాలెం | జానీపాషా, ముదిగొండ తహసీల్ | వెంకటేశ్వరరావు, ఏఎస్‌డబ్ల్యూఓ | తారాదేవి, ఏఓ, కామేపల్లి



చింతకాని కేజీబీవీ విద్యార్థినుల నృత్యప్రదర్శన

ఆశయ సాధనకు పునరంకితం

స్వాతంత్య్ర దినోత్సవంలో కలెక్టర్ అనుదీప్



జెడ్పీలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ అనుదీప్, జెడ్పీ సీఈఓ దీక్ష



కలెక్టరేట్‌లో జెండా వందనం చేస్తున్న అదనపు కలెక్టర్లు శ్రీజ, శ్రీనివాసరెడ్డి, అధికారులు

ఖమ్మం సహకారనగర్: స్వాతంత్య్ర సమరయోధుల ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకాంక్షించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా క్యాంపు కార్యాలయంతో పాటు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాలు ఆవిష్కరించి మాట్లాడారు. వీరుల త్యాగాలతో స్వాతంత్య్రం వచ్చినందున సమరయోధులను స్మరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షారైనా, డిప్యూటీ సీఈఓ నాగపద్మజ, పీఆర్ ఎస్ఈ వెంకటరెడ్డి, డీఈ మహేష్‌బాబు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే పరమావధి

ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా అధికారులు కలిసికట్టుగా పని చేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ సూచించారు. కలెక్టరేట్‌లో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లాను ముందు వరుసలో నిలిపిన అధికారులు ఇదే స్ఫూర్తి కొనసాగించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.పద్మశ్రీ, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్ కుటుంబానికి అండగా నిలుస్తాం..

ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి

కారేపల్లి: కాశ్మీర్ లోయలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఆర్మీ జవాన్ అనిల్‌కుమార్ కుటుంబానికి అండగా నిలుస్తామని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి తెలిపారు. కారేపల్లి మండలం సూర్యతండాలో అనిల్ కుటుంబాన్ని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌తో కలిసి శుక్రవారం ఆయన పరామర్శించి మాట్లాడారు. ప్రభుత్వ పరంగా అన్ని ప్రయోజనాలు త్వరగా అందేలా చూస్తామని ఎంపీ తెలిపారు. కాగా, అనిల్ సతీమణి రేణుక బీటెక్ పూర్తిచేయగా ఎనిమిది నెలల కుమారుడు ఉన్నందున ఆదుకోవాలని స్థానికులు కోరారు.

రైల్వేస్టేషన్ అభివృద్ధికి కృషి

కారేపల్లి రైల్వేస్టేషన్‌లో వసతులు కల్పించడమే కాక అవసరమైన రైళ్ల హాల్టింగ్ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎంపీ రఘురాంరెడ్డి తెలిపారు. స్టేషన్‌ను శుక్రవారం ఆయన పరిశీలించగా కరోనాకు ముందు నడిచిన రైళ్ల పునరుద్ధరణ, ప్యాసింజర్ రైళ్ల హాల్టింగ్‌పై స్థానికులు విన్నవించారు. దీంతో ఎంపీ సానుకూలంగా స్పందించారు. మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్, నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, అడ్డగోడ ఐలయ్య, సురేందర్ మణియార్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి టోనీవీరప్రతాప్, బానోతు పద్మావతి, మాలోతు ఈశ్వరీనందరాజ్, హేమలత, మల్లేల నాగేశ్వరరావు, వినోద్, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కారేపల్లి రైల్వేస్టేషన్‌లో పరిశీలిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు

ఆంజనేయస్వామికి రూ.1.63లక్షల విలువైన ఆభరణాలు

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడుకు చెందిన ఎన్‌ఆర్‌ఐ కర్నాటి శంకర్‌రెడ్డి–కరుణ దంపతులు అంజనాద్రిపై కొలువైన శ్రీఆంజనేయ స్వామి ఆలయానికి రూ.1.63 లక్షల విలువైన వెండి అభయహస్తం, పాదుకలు సమర్పించారు. వీటిని అర్చకులు వేదాంతం రాధాకృష్ణమాచారికి శుక్రవారం అందచేశాక స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ యన్నం పిచ్చిరెడ్డితో పాటు కోనా సత్యనారాయణ గుప్తా, యరమల నర్సింహారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, జంగా గురునాథరెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి, వేమిరెడ్డి రామిరెడ్డి, వెదురు కృష్ణారెడ్డి, కొండారెడ్డి, నాగిరెడ్డి, శివ నాగరాజు, పత్తి సుబ్బారావు, సాంబయ్య, పండు పాల్గొన్నారు.

● చింతకాని: చింతకాని మండలం నాగులవంచలోని శ్రీ కోదండ రామాలయానికి యల్లంపల్లి చిన్న అప్పారావు, ప్రమీల దంపతులు రూ.లక్ష విలువైన వెండి కిరీటాన్ని అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావుతో పాటు వెచ్చా మంగపతిరావు, అంబటి వెంకటేశ్వర్లు, ఆలస్యం బస్వయ్య, మద్దినేని వెంకటేశ్వరరావు, అంబటి శాంతయ్య, ముత్తినేని వెంకటేశ్వర్లు, తన్నీరు నర్సింహారావు, కోలేటి పెద్ద బ్రహ్మం, పరిటాల శ్రీను, అర్చకుడు యోగేంద్రాచార్యులు పాల్గొన్నారు.



ఎర్రుపాలెం : స్వామి వారికి ఆభరణాలు సమర్పిస్తున్న భక్తులు

క్లుప్తంగా

పరేడ్ మైదానంలో సందడి



ప్రభుత్వ శాఖల స్టాళ్ల వద్ద స్థానికులు

ఖమ్మం సహకారనగర్: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఖమ్మం పరేడ్ మైదానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యాన జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో స్టాళ్లు ఏర్పాటుచేశారు. వీటిని ప్రజలు ఆసక్తిగా తిలకించారు. అలాగే, తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, కలెక్టర్ అనుదీప్ సన్మానించారు. ఇక దేశభక్తి గీతాలకు వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కాగా, అటవీ శాఖ ఆధ్వర్యాన ఎర్రుపాలెం మండలంలోని వెంకటాపురం వనసంరక్షణ సమితి సభ్యులకు రూ.9లక్షల విలువైన ట్రాక్టర్, రూ.10 లక్షలు విలువైన వనవిహారి వాహనం, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 19 మంది హమాలీలకు రూ.47 వేల విలువ చేసే 19 మోటారైజ్డ్ రిక్షాలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అందించారు. అలాగే, పదో తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

కుక్క దాడిలో గాయాలు



రోదిస్తున్న విద్యాసాగర్

ముదిగొండ: ఇంటి ఆవరణలో ఆడుకుంటున్న బాలుడిపై కుక్క దాడి చేయగా గాయాలయ్యాయి. ముదిగొండ బీసీ కాలనీకి చెందిన ఐదేళ్ల బాలుడు విద్యాసాగర్ శుక్రవారం రాత్రి తమ ఇంటి ఆవరణలో ఆడుకుంటున్నాడు. బయటి నుంచి వచ్చిన వీధి కుక్క బాలుడిపై దాడి చేయగా ముక్కు, చేయి, కంటి వద్ద తీవ్ర గాయాలయ్యాయి. దీంతో తల్లిదండ్రులు ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు.

పామాయిల్ గెలలు



టన్ను ధర	రూ.18,052

రాత్రయితే.. రచ్చరచ్చ

- జిల్లాలోని పలు ప్రాంతాల్లో రౌడీమూకల ఆగడాలు
- ఓ పక్క చోరీలు, ఇంకోపక్క అల్లర్లతో జనం ఆందోళన
- పోలీసులు పెట్రోలింగ్ పెంచాలని వినతులు



ఇటీవల ఖమ్మం గోపాలపురం వద్ద నడిరోడ్డుపై ఘర్షణ పడుతున్న యువకులు

ఖమ్మంక్రైం: జిల్లావ్యాప్తంగా కొంతకాలంగా అల్లరిమూకలు శక్తులు పేట్రేగిపోతున్నాయి. ఓ పక్క చోరీలు సర్వసాధారణం కాగా.. రౌడీమూకలు, గంజాయి సేవిస్తూ అల్లర్లకు పాల్పడుతున్న వారి కారణంగా జనం బెంబేలెత్తిపోతున్నారు. రాత్రయితే చాలు గంజాయి సేవించి ఆ మత్తులో 24గంటల తెరిచే ఉండే బెల్ట్‌షాప్‌లకు వస్తున్న వారు చేసే గొడవలు ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పోలీసు పెట్రోలింగ్ నామమాత్రంగా సాగుతుండడంతో ఈ పరిస్థితి ఎదురవుతోందని పలువురు విమర్శిస్తున్నారు.

దొంగల విజృంభణ

ఇటీవల జరుగుతున్న చోరీలకు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో పాత నేరస్తులే కాక ఇతర ప్రాంతాలకు నుంచి ముఠాలు వచ్చినట్లు తెలుస్తుండగా.. తాళం వేసిన ఇళ్లే టార్గెట్‌గా రాత్రింబవళ్లు దోచుకోంటున్నారు. ఖమ్మం శివారు గొల్లగూడెం, మధురానగర్ ప్రాంతాలో ఇటీవల ముసుగు ధరించిన వ్యక్తులు తిరుగుతున్న సీసీ ఫుటేజీలు వైరల్‌గా మారాయి. అలాగే, సత్తుపల్లిలోని సింగరేణి క్వార్టర్స్‌లో దొంగలు చొరబడ్డారు. గతంలోనూ క్వార్టర్స్‌లో చోరీ జరిగినా పోలీస్ నిఘా ఏర్పాటు చేయకపోవడంతో ఈ పరిస్థితి ఎదురైందని చెబుతున్నారు. పలు ప్రాంతాల్లో రెక్కీ చేసి మరీ చోరీలకు పాల్పడే ముఠాల సంచారంపైనా పోలీసు నిఘా లేదని తెలుస్తోంది.

నడిరోడ్డుపై గొడవలు

జిల్లా కేంద్రంతో పాటు ఇతర పట్టణాలలో అసాంఘిక శక్తులు మద్యం, గంజాయి మత్తులో ఇష్టారీతిగా ప్రవర్తిస్తున్నారు. నడిరోడ్డుపై బైఠాయించి వాహనాలను ఆపుతూ తమనెవరూ ఏమీ చేయలేరని, తమ వెనుక నాయకులు ఉన్నారంటూ ప్రజలను బెదిరిస్తున్నారు. గంజాయితోపాటు మద్యం మత్తులో ఉన్న వీరిని ఏమీ చేయలేక స్థానికులు వణికిపోతున్నారు. గత మంగళవారం రాత్రి గోపాలపురం ప్రధాన రహదారిపై వైఎస్సార్ నగర్‌కు చెందిన కొందరు ఆకతాయిలు గంజాయి, మద్యం మత్తులో నానా బీభత్సం సృష్టించారు. ఆ సమయంలో పోలీసు సిబ్బంది వచ్చినా తమనెవరూ ఏమీ చేయలేరని, అధికార పార్టీ నాయకులు తమకు ఉన్నారని గట్టిగా కేకలు వేయడం గమనార్హం. అయితే వైఎస్సార్ నగర్ ప్రాంతంలో చాలా కాలంగా ఆకతాయిలు ఆగడాలు పెచ్చుమీరినట్లు తాము ఫిర్యాదు చేస్తే పోలీసులు మొక్కుబడిగా మందలించి వదిలేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

పోలీసు నిఘా ఎక్కడ?

కమిషనరేట్ పరిధిలో కొంతకాలంగా పోలీస్ తగ్గిందని తెలుస్తోంది. అర్ధరాత్రి వేళ ఆకతాయిలు పుట్టిన రోజు, ఇతర వేడుకలను రోడ్లపైనే నిర్వహిస్తున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఖమ్మంతోపాటు సత్తుపల్లి, మధిర, వైరా ఇతర పట్టణాల శివార్లలో తెల్లవారు మద్యం సేవిస్తూ దాబాల వద్ద సైతం వీరంగం చేస్తున్నారని సమాచారం. ఇదంతా పోలీసుల దృష్టిలో ఉన్నా పట్టనట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. ఇకనైనా పోలీసులు నిఘా పెంచి పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

52మంది కమీషన్‌దారులకు లైసెన్సులు



లైసెన్సులు అందిస్తున్న చైర్మన్, తదితరులు

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో కొత్తగా 52 మంది కమీషన్‌దారులకు శుక్రవారం లైసెన్సులు అందజేశారు. ఉమ్మడిగా వ్యాపారాలు చేసేవారు, వారసత్వంగా వ్యాపారం చేస్తున్న వారి వినతితో కొత్త లైసెన్సులు జారీ చేశారు. ఈమేరకు మార్కెట్ చైర్మన్, వైస్‌చైర్మన్లు యరగర్ల హన్మంతరావు, తల్లాడ రమేష్, ఉన్నత శ్రేణి కార్యదర్శి పి.ప్రవీణ్‌కుమార్ వారికి లైసెన్సులు అందజేశారు. వ్యాపార వర్గాల ప్రతినిధులు దిరిశాల వెంకటేశ్వరరావు, ముత్యం ఉప్పల్‌రావు పాల్గొన్నారు.

ఏఐఎఫ్‌టీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రసాద్



చిత్తలూరి ప్రసాద్

సత్తుపల్లి: అఖిలభారత ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఏఐఎఫ్‌టీఓ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సత్తుపల్లికి చెందిన చిత్తలూరి ప్రసాద్ నియమితులయ్యారు. ఈమేరకు సంఘం ప్రధాన కార్యదర్శి సీఎల్.రోజ్ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి సమక్షాన ఆయనకు పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండు లక్ష్మణ్, పుల్లం దామోదర్‌రెడ్డి ఉత్తర్వులు అందించారు.

సహకార సంఘాల పదవీకాలం పెంపుపై హర్షం



చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న చైర్మన్

ఖమ్మంవ్యవసాయం: పీఏసీఎస్‌లు, డీసీసీబీ పాలకవర్గాల పదవీ కాలాన్ని ప్రభుత్వం ఆరు నెలలు పొడిగించడంపై ఆయా సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ఖమ్మం డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యాన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఇరువర్గాల ఘర్షణ.. ఇద్దరికి గాయాలు



ప్రధాన సెంటర్‌లో ఘర్షణకు పాల్పడుతున్న ఇరువర్గాలు

తిరుమలాయపాలెం: మండలంలోని కాకరవాయిలో శుక్రవారం దుర్గమ్మ జాతర సందర్భంగా ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. గ్రామంలో దుర్గమ్మ జాతర జరుగుతుండగా గ్రామపంచాయతీ సమీపాన ఓ బెల్ట్‌షాపులో రెండు వర్గాల మధ్య మాటామాటా పెరిగింది. దీంతో జరిగిన గొడవలో వేణు అనే యువకుడికి గాయాలు కాగా ఆయనకు చికిత్స చేయిస్తుండగా మరికొందరు మద్యం సీసాలతో వచ్చి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో మధుకు గాయాలయ్యాయి. రజకులు, దళితుల మధ్య ఘర్షణ ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేసి అదుపు చేశారు. గాయపడిన ఇద్దరి నుంచి ఫిర్యాదు అందిందని ఎస్‌ఐ జగదీష్ తెలిపారు.

సూర్యతండాలో చిన్నారులకు అస్వస్థత

రఘునాథపాలెం: రఘునాథపాలెం మండలంలోని సూర్యతండాలో పది రోజులుగా పలువురు చిన్నారులు అస్వస్థతకు గురవుతున్నారు. ఉన్నట్టుండి వరుసగా వాంతులు, విరోచనాల బారిన పడుతుండడంతో తల్లిదండ్రులు చికిత్స చేయిస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన అన్నాచెల్లెలు జాటోత్ జయంత్, పవన్‌శ్రీ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నారు. కాగా, గ్రామంలో పలువురు చిన్నారులు అస్వస్థతకు గురవడానికి తాగునీరు కలుషితమా లేక వాతావరణ మార్పులు కారణమా అన్నది తెలియడం లేదు. వైద్యాధికారులు స్పందించి తగుచర్యలు తీసుకోవాలని సూర్యతండా వాసులు కోరుతున్నారు.

గుంతను తప్పించబోయి కారు బోల్తా



కారును జేసీబీతో లాగుతున్న స్థానికులు

కొణిజర్ల: రహదారిపై గుంతను తప్పించే కారు బోల్తా పడిన ఘటన కొణిజర్ల మండలం తీగలబంజర సమీపాన శుక్రవారం ఉదయం జరిగింది. హైదరాబాద్ నుంచి భద్రాచలానికి ఇద్దరు కారులో వెళ్తుండగా తీగలబంజర సమీపాన రోడ్డుపై భారీ గుంతను తప్పించే క్రమంలో పక్కకు తిప్పగా అదుపు తప్పి చెట్లలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. కారులో ఉన్న ఇద్దరు క్షేమంగా బయటపడగా, జేసీబీ సాయంతో స్థానికులు కారును బయటకు తీశారు.

అడవి పంది మాంసం స్వాధీనం

సత్తుపల్లిరూరల్: అడవి పందిని వేటాడి మాంసం పంచుకుంటుండగా అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని యాతాలకుంట గ్రామానికి చెందిన నాగరాజు, నాగార్జున, రామకృష్ణ చేనులో అడవి పందిని కుక్కలు వేటాడడంతో చనిపోయింది. సుమారు ఎనిమిది నెలల వయస్సు ఉన్న అడవి పందిని శుక్రవారం ఇంటికి తీసుకొచ్చిన వారు పోగులు వేస్తున్నారు. ఈ విషయమై అందిన సమాచారంతో ఎఫ్ఎస్ఓ నాగరాజు, బీట్ ఆఫీసర్ కిరణ్ తనిఖీలు చేపట్టి మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే, నిందితులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు అటవీ అధికారులు తెలిపారు.